ప్రజాశక్తి

# 24న ఎస్‌విఐటిలో మెగా జాబ్‌మేళా

**ప్రజాశక్తి -రాప్తాడు**

మండల పరిధిలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24న మెగాజాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ఛైర్మన్ సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ చక్రధర్‌రెడ్డి తెలిపారు. ఈఉద్యోగ మేళాలో దేశంలోనే పేరుగాంచిన 22 కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయని చెప్పారు. ఎస్‌విఐటి, జైన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేఊసుకోవాలని కోరారు. ఈఉద్యోగ మేళాలో పాల్గొనాలనే విద్యార్థులు ముందుగా మా వెబ్‌సైట్ www.svitatp.orgలో ఉచితంగా ఆన్‌లైన్ పద్ధతి ద్వారా తమ పేర్లు, విద్యార్హతలను నమోదు చేసుకోవాలన్నారు. 24వ తేదీన జిల్లా కేంద్రం నుంచి ఉచితంగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఒక వ్యక్తి ఒక కంపెనీ కంటే ఎక్కువ కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశముంటుందన్నారు. ఈకార్యక్రమంలో జైన్ యూనివర్శిటీ ప్రతినిధి తెన్‌థిల్, ఎస్‌విఐటి కళాశాల ప్రిన్సిపల్ పి.సూర్యశేఖర్‌రెడ్డి, పిడి. శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.